# "నౌకరీ"

★ ★


రచయిత:
కవిలిగ ప్రకాశరావు


గోపాలరావు అప్పుడే మధ్యాహ్నము నిద్రనుంచి లేచి కొంచెము వేడివేడి టీ చుక్కలు నోట్లో పోసుకోవడము వల్ల ఎక్కడలేని హుషారుపుట్టి, వీధివరండాలోనున్న రామస్వామిని పిలిచి... ఒరే! రామస్వామీ! యేదీ ఒకసారి లోపలికెళ్ళి యివాళిటి హిందూపేపరు పట్రారా అనే సరికి... అంతవరకూ, కునికిపాట్లుపడుతూ, పడుతూ నిద్రాదేవిని అహ్వానిస్తున్న రామస్వామికి హటాత్తుగా తెలివివచ్చి, ఒకసారి తలపాగా సర్దుకొని యజమాని ఆజ్ఞను పాలించడానికి లోపలికి వెళ్ళేడు. వెళ్ళేడే అన్నమాటేగాని, యజమాని ఆజ్ఞ సగం, సగం నిద్రమైకంలో వినబడ్డంవల్ల, పేపరు లాగ కొసను వినబడ్డమువల్ల, గదిలో నాల్గు మూలలా చూచేసరికి పంచరంగులతో కనబడుతూవున్న కొత్తబొమ్మ చూసి, వినయ విధేయతలతో తీసికెళ్ళి యజమానికి సమర్పించుకున్నాడు.

అంతవరకు సిగరెట్టులో ఎంత పొగవుందో అని దాని అంతము కనుక్కుంటున్న గోపాలరావు ఆ పేపరు చూసీ చూడ్డంతోనే

"యేమోయ్! నిద్రబద్ధకం ఒదల్లేదా యేంటి. యిది మొన్నటి పేపరు. ఇవాళిటిది ఆ టేబిలుమీద వుంటుంది చూడవోయ్. ముసలవుతున్నకొలది, మతిపోతున్నట్లున్నాదే నీకు! మంచి నౌకర్లే...యిలాగయితే మాపనులు జరిగినట్టే" నని సణగడం ప్రారంభించేడు.

"చిత్తం...బాబయ్యా" అంటూ తిరిగి తెచ్చి పేపరు యిచ్చేడు. రామస్వామి వయస్సులో యేమీ తీసిపోడుకానీ, బుద్ధిమాత్రం నల్లమందు మాంద్యం. అందులోకీ రాత్రి నుంచీ నల్లమందు డబ్బులు లేకపోవడంవల్ల మనస్సు మనస్సులోనే లేదు. అంత విశ్వాసంతో పనిచేసినప్పటికీ అతనికి గోపాల్రావు ఏదో ముసలాడుగదా, బీదముండావాడని కనికారమయినా లేకుండా, ఆ నాల్గు జీతపురాళ్ళకు రెండు నెల్లయి యెగనామంపెట్టేడు యేదో విధంగా చవక్కా కుదురుకున్నాడు గదా అన్న నిర్లక్ష్యంతో.

పాపం! ఆ ముసలాడి సంగతేమిటి తెలుసతనికి... పనీ చేతకాదు. పాటూ చేతకాదు అని తిట్టనిరోజే లేదు రామస్వామిని. ద్వారందగ్గర యజమానిని సమయంచూసి యెలాగో ఒకలాగు ఆవేళ జీతం డబ్బులు, కనీసం నల్లమందు ఖర్చులైనా సంపాదించుకోకపోతానా అన్న ధీమాలో నిల్చున్న రామస్వామి జల్లుమనేట్లుగా వెనకనించి...

"తాతయ్యా" అన్న పిలుపు అతని హృదయాన్ని కదిల్చింది చిన్నమనమరాలు...జంకుతూ...జంకుతూ...

"ఏమమ్మా" అని మాత్రం అనగలిగేడు.

"ఏమైనా డబ్బులుంటే రాత్రి బియ్యపు నూకల కిమ్మంది అమ్మమ్మ" అంది యెంతో ఆశతో......

పాపం! యీసంగతి యింతవరకు జ్ఞాపకం లేదు రామస్వామికి. నల్లమందుధ్యాసలో పడిపోయి నిన్నటినుంచి కడుపు మాడుతున్నసంగతే మరిచిపోయేడు ముసలితొక్కు. యేం చెప్పాలో తోచక...అలాగే లేమ్మా! నే నొచ్చినప్పుడు తెస్తానులే! అని మాత్రం అనగలిగేడు. చిన్నమనమరాలు. ఆ కబురు ముసలిదానికి, చెప్పడానికి పరుగెత్తుకుపోయింది


3 మాసములలో ఇంగ్లీషు నేర్చుకోవచ్చు

## ఆనంద ఆంగ్ల భాషాబోధిని

**728 పేజీలు** **16 నిండు చిత్రముల పేజీలు**

తెనుగుతెలిసిన మీరు స్వయముగ మూడు మాసములలో ఆంగ్లమును వ్రాయను, చదువను మాట్లాడను నేర్చుకొనగలరు.




వ్రాత, ఉచ్చారణ అన్నీ స్వయముగ మీకు సావకాశము గల సమయములందు దినమున కొక గంటవంతున చదువుచు నేర్చుకొనగలరు. ఈ దినములందు ఆంగ్లపరిచయ మవసరము. అవకాశమున్న సమయమున యిటు లుండరాదు. ఒక మహాభాష నింతసులభముగ తెలుపగల 728 పేజీలగ్రంథ మేది? ఆనంద ఆంగ్ల భాషాబోధిని.

నేడే యీ గ్రంథమును తెప్పించి ప్రారంభించి భాషా పరిచయము కలిగించుకొనుడు.

గ్రంథము వెల 4 రూపాయలు. పోస్టేజి వేరు.

ఆనందబోధిని ఆఫీసు,
నెం. 6, లాయర్ చిన్నతంబిమొదలి వీధి, మదరాసు.

ఇక రాత్రికి నూకలు యెలాగా అన్నదే పట్టుకుంది ఆతనికి. ఎలాగైనా ఆవేళ తన నల్లమందుకి, బియ్యపునూకలికి, రెండు నెల్లు బకాయిజీతం కాకపోయినా, ఒక్క నెలదైనా! లేకపోతే దాంట్లో సగమయినా సంపాదించలేనా అని తనలో తాను ధైర్యం తెచ్చుకొని ఎల్లాగో "బాబయ్యా" అని అన గలిగేడు.

"ఏమోయ్! ఏమిటొచ్చిపడ్డద"ని యజమాని జవాబు.

"బాబయ్యా నిన్న రాతిరినుంచి గంజిలేక కడుపు మాడిపోతున్నాది బాబయ్యా! పెబువులు కటాక్షించి బకాయి...యిప్పిస్తే...తమ పేరు చెప్పుకొని......

నాల్గురోజులు ఆగమని, నీకెన్నిసార్లు చెప్పాలోయ్. ఇగో యీవారంపోతే, కానీపైసలుతో సహా యిచ్చేస్తాను. నీ కష్టం ఎవరిక్కావాలి..." అని సణిగేడు.

"అనుగ్రహించాలి...పెబువులు...పిల్లా...జల్లా ... ఆరాళ్ళమీదే అధారపడుతున్నాం. కటాక్షించి ఒక్కనెల దైనా......!"


## బాలసుధ

నేటి బాలపాపలే రేపటి పౌరులు.
బాలపాపలే దేశానికి సంపద.
వారి ఆరోగ్యమే దేశానికి ఐశ్వర్యం.

అట్టి బాలపాపల బలారోగ్యాన్ని పెంపొందించే మిఠాయి వంటి తియ్యని మందు. ఇది మలయాళ మూలికలచే తయారుచేయబడినది. దుర్బలులైనవారు మేహాకాకచే బక్కచిక్కినవారు గజ్జి తీట గజ్జి అజీర్తి వాయువుతో పొడిదగ్గుతో మలబద్దకంతో విరేచనాలతో నీటిచురుకుతో బాధపడు బాల బాలికలచే ఈమందు సేవింప చేయడం వల్ల ఆ వ్యాధులన్నీ నయమై వారు పుష్టితుష్టి పొంది బాగుగా యెదుగుదురు. ఎట్టి రుగ్మత లేనివారుకూడ దీనిని నిరభ్యంతరముగా



వాడవచ్చును. దీని సేవతవలన వారికి రక్తపుష్టి హెచ్చి జ్ఞాపకశక్తి పెంపొందును. చదువుకొను బాలబాలికల మెదడుకు రసాయనంగా వుంటుంది. 3 ఏళ్ల బిడ్డనుండి వాడవచ్చును.

టిన్ను 1-కి రు. 3—0—0

ధనలక్ష్మి అండు కో., సౌకారుపేట పోస్టు, మదరాసు.


"అబ్బే! చెప్పేను గదోయి...యీ వారం రోజులు పోతే...నీ సొమ్ము...అలాగవస్తే, యిలాగ పారేస్తాను... వెధవ జీతం......ఎంత ?

"బాబయ్యా మాకదే బంగారం బాబూ! దయచేసి, కటాక్షించి, ఒక్క రూపాయి డబ్బులు పారేస్తే...యీ రాత్రికి గడుస్తాది బాబూ...మీదయవల్ల"

"అబ్బే! నువ్వన్ని సార్లడగాలోయ్ ఉంటే యిప్పుడే పారేస్తునూ. మరట్టే నన్ను చికాకుపెట్టక అలా...అవతలకిపో...! నేను పేపరు చదువుకోవాలి. వెధవబాధ...ఏమీ తోచనియ్యకుండానూ......"

అంతే! రామస్వామి నోటికి తాళంపడ్డది. యింకా మాటాడితే యేమంటాడో భయ్యం.

రెండు నెల్లనుండి రావలసిన జీతం యివ్వడానికి యిన్నిసార్లా తిప్పడం...వెధవ నౌకిరీ...కడుపు నిండాలా? కాలు నిండాలా? ఎంత బుర్ర అమ్ముకున్నా కడుపునిండక పోతే యెలా చావడమా అని ఆలోచిస్తున్న సరికి......

"రామస్వామీ! యిలా రావోయి" అని పిలుపు.

"యిగో చూడూ ఈపది రూపాయిలనోటు పట్టుకెళ్ళి-నోటు చూసేసరికి కళ్ళు జిగేలుమన్నాయి. తన అదృష్టము పండిందేమోనని ఎక్కడలేని వుత్సాహంతో తయారయ్యాడు!

"యిగో చూడూ యీనోటు పట్టుకెళ్ళి, రేపటికేమిటి కావాలో యింట్లో కనుక్కొని, కూరలున్నూ, ఒక నాలుగు సిగరెట్టుపేకట్లూ పట్టుకొచ్చి మిగతాది యింట్లోకియిచ్చేయి" అని వీధిలోకి బయలుదేరేడు యజమాని.

అది వినేసరికి కాళ్ళు చల్లబడిపోయాయి!

ఆశలు కృంగిపోయేయి!

కడుపు మండిపోయింది!

కాని పాపం! యేం చేస్తాడు?...యింతకూ తనేమి చేయగలడూ? నిరాశతో యజమాని అజ్ఞను నిర్వర్తించి, అంటుకుపోయిన కడుపుతో రాత్రి యిల్లుచేరుకొని...అలాగే మంచంమీద చేరగిలపడిపోయేడు. తాను ఏదో నౌకరీచేస్తూ వుండీకూడా, పిల్లల్ని పస్తుపెట్టడం చూసి దుఃఖముతో కుమిలిపోయేడు...పాపం!

ఇంత కష్టపడీ రోజల్లా రక్తమాంసాలూ ధారపోసి "నౌకరీ"చేసీ ఏం లాభం? పనివాళ్ల బాధ యజమాని కేం తెలుస్తాయి ?